

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

40 వసంతాల తెలుగుదేశం


**Voice of the leader**

సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు అరెస్టుల సమయంలో పోలీసులు యూనిఫాంలో ఉండాలి. వారిని ఎందుకు అరెస్టు చేస్తున్నారో కుటుంబసభ్యులకు లిఖిత పూర్వకంగా తెలపాలి.




వాతావరణం

31° ⌄24°-32° గాలిలో తేమ 86%

పొడిగానే ఉంటుంది

గురు 30° | శుక్ర 32° | శని 32°

**FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH**



# సామాజిక న్యాయం

## టిడిపి హయాంలోనే ఆచరణాత్మకం

"ఏది సామాజిక న్యాయం? అణగారిన వర్గాలకు పాలనలో భాగస్వామ్యం కల్పించటం ద్వారా నిన్న ఎన్టీఆర్, నేడు చంద్రబాబు వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారు. చంద్రబాబు వారి జీవనప్రమాణాలను ఉన్నతంగా తీర్చిదిద్దారు.

తెలుగునేలపై సామాజిక న్యాయం పేరు ప్రస్తావించే హక్కు ఒక్క తెలుగుదేశం పార్టీకి మాత్రమే వుంది. సామాజిక న్యాయం అనేది కేవలం ఎన్నికలను దృష్టిలో వుంచుకొని ఓట్ల కోసం చేసే నినాదంగా కాకుండా దశాబ్దాల క్రితమే తెలుగుదేశం పార్టీ మనసా వాచా కర్మణా ఆచరించి చూపింది. టిడిపి అధికారంలో వున్నన్ని రోజులు సామాజిక న్యాయానికి అన్యాయం జరుగకుండా కాపుగాసింది. తెలుగుదేశం పార్టీకి ఇప్పటికీ సామాజిక న్యాయమే శ్రీరామరక్షగా నిలిచివున్నది. తెలుగుజాతి ఆత్మగౌరవ నినాదంతో తొలిసారి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ 1983 జనవరి 9వ తేదీన దేశ రాజకీయ యవనికకు సామాజికన్యాయాన్ని పరిచయం చేసింది. ఆ ఎన్నికలో ఘనవిజయం సాధించి ఎన్‌టీఆర్ ముఖ్యమంత్రిగా లక్షలాదిమంది సమక్షంలో బహిరంగంగా ప్రమాణస్వీకారం చేశారు. ఆరోజు ఏర్పాటు చేసిన తొలి కేబినెట్ దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్‌తో పాటు మరో 14మందితో తొలి కేబినెట్ ఏర్పాటయింది. ఆ మంత్రివర్గంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మహేంద్రనాథ్, కావలి ప్రతిభాభారతిలు నియమితులయ్యారు. బీసీ వర్గాల నుంచి ఎస్ సత్యనారాయణ, యనమల రామకృష్ణుడులకు స్థానం లభించింది. కరణం రామచంద్రరావు (బ్రాహ్మణ), పూసపాటి ఆనంద గజపతిరాజు (క్షత్రియ), ఎం రామచంద్రరావు (వెలమ), ఈలి ఆంజనేయులు (కాపు), మహమ్మద్ షకీర్ (ముస్లిం) లకు ఎన్టీఆర్ తొలి కేబినెట్‌లో కీలక శాఖలు దక్కాయి. నల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎస్ రామమునిరెడ్డి, జీవన్ రెడ్డి, కుందూరు జానారెడ్డిలు ఒకే సామాజిక వర్గం నుంచి నియమితులయ్యారు. కేవలం నాదెండ్ల భాస్కరరావు ఒక్కరే ఎన్టీఆర్ సొంత సామాజిక వర్గానికి చెందిన వారు. కేవలం 14 మందితో ఏర్పాటైన చిన్న మంత్రివర్గంలో ఇన్ని సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించిన పార్టీ దేశంలో మరొకటి లేదు. అనంతరం చంద్రబాబునాయుడు అణగారిన వర్గాల జీవన ప్రమాణాలు పెంపొందించటంతో పాటు ఆయా వర్గాలకు సాధికారిత కల్పించారు.

LISTEN WATCH

**అభిప్రాయం**

చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌ల భేటీ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమేనని భావిస్తున్నారా?



| అవును | కాదు | చెప్పలేం |
|---|---|---|
| 93% | 2% | 5% |

రేపటి ప్రశ్న : రజనీకాంత్ సినిమాలోలా పోలీసులు వ్యవహరిస్తున్నారన్న చంద్రబాబు వ్యాఖ్యలతో ఏకీభవిస్తారా?

**కొత్త సొబగులతో చైతన్యరథం**

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబోతోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

**చైతన్య దీపిక**



అసలు మా ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి నా నోటితో నేను చెప్పలేనుకో!

## రజనీకాంత్ సినిమాలోలా పోలీసులు: చంద్రబాబు

రాష్ట్రంలో పోలీసులు సినీ తరహాలో వ్యవహరిస్తున్నారని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. కుప్పం, పుంగనూరు ఘటనల్లో టిడిపి కార్యకర్తలపై పోలీసులు అక్రమకేసులు బనాయించారని పేర్కొంటూ మంగళవారం చంద్రబాబు ట్విట్టర్ వేదికగా వ్యంగ్యంగా స్పందించారు. రజనీకాంత్ నటించిన సినిమాలో గంగ, చంద్రముఖిగా మారినట్టు రాష్ట్రంలో కొంతమంది పోలీసులు పూర్తిస్థాయిలో వైసీపీ కార్యకర్తలుగా రూపాంతరం చెందారని విమర్శించారు. మొదట్లో టిడిపి కార్యకర్తలపై అధికార పార్టీ బనాయించే అక్రమ కేసులకు అండగా నిలిచిన కొంతమంది పోలీసులు, తాజాగా తప్పుడు కేసులు పెట్టే బాధ్యత సైతం తీసుకున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పోలీసులే ఫిర్యాదు దారులుగా టిడిపి శ్రేణులపై అక్రమకేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు.

ఉత్తరాంధ్ర పేజీ 2



రాష్ట్రంలో వైసిపి ప్రజా వ్యతిరేక పాలన అశోక్ గజపతిరాజు

రాష్ట్రీయం పేజీ 7



ఆరోగమన దిశగా రాష్ట్ర అభివృద్ధి

ప్రజావాణి పేజీ 9



జగన్‌కు ఎన్నికల్లో ఘోర ఓటమి తప్పదు: యనమల

చైతన్యరథం పేజీ 14



తన సొంత వారికి దోచిపెట్టేందుకే జగన్: సోమిరెడ్డి

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగం పెరిగిపోయింది. ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేవు. రాష్ట్రంలో రాక్షసి పాలనతో ఎవరికీ మన:శాంతి ఉండటం లేదు.

- కొండ్రు మురళీమోహన్, మాజీ మంత్రి

# రాష్ట్రంలో వైసిపి ప్రజా వ్యతిరేక పాలన

- రాష్ట్రం రివర్స్ గేర్‌లో నడుస్తోంది
- కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు



టీడీపీ 40 ఏళ్లు పూర్తి చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని కేంద్ర మాజీమంత్రి అశోక్ గజపతి రాజు అన్నారు. అన్న ఎన్.టి.ఆర్. ఏ ఆశయంతో అయితే పార్టీని పెట్టారో నేటికి అలాగే నడుస్తోందన్నారు. సుదీర్ఘ చరిత్రలోనే అనేక సార్లు అధికారంలోకి వచ్చామని, అలాగే ప్రతిపక్షంలోనే ఉన్నామన్నారు. వెనుకబడిన వర్గాలకు, మహిళలకు అవకాశాలు ఇచ్చిన పార్టీ టిడిపి అన్నారు. భాషని, సంస్కృతిని కాపాడడంలో టీడీపీ క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. అనేక ఉద్యమాలు, అభివృద్ధి కార్యక్రమాలు టీడీపీ చేపట్టిందని చెప్పారు. చంద్రబాబు నాయకత్వంలో అంతా ముందుకు వెళుతున్నామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రం రివర్స్ గేర్‌లో వెళుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బులు కూడా రాష్ట్ర ప్రభుత్వం నొక్కేస్తోందన్నారు. వికేంద్రీకరణ అనే పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారన్నారు. పన్నులతో బాదుడే బాదుడు కార్యక్రమం జరుగుతోందన్నారు. బ్రిటీష్ కాలం నాటి నియంత చట్టాలు తీసుకొస్తున్నారన్నారు. జి.ఓ నెంబర్ ఒకటి తో ప్రతిపక్షాలు ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

## ఊరుకునేది లేదు

ఇదే శపథం

### హైడ్రోపవర్ ప్రాజెక్ట్ ఎట్టి పరిస్థితుల్లో కట్టనివ్వం: కిడారి

హైడ్రో పవర్ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లో కట్టనివ్వమని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. టిడిపి నేతల అధ్వ ర్యంలో అనంతగిరి మండలం లోని టోకూరు, పెదకోట, తముకు, రేగుపాలెం పినకోట బాధిత గ్రామాల గిరిజనులతో కలసి అనంతగిరి మండల కేంద్రంలో ర్యాలీగా వెళ్లి ఆందో ళన చేపట్టారు. 5,800 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం ఆది వాసి సంపదను ప్రభుత్వం జల సమాధి చేయబోతోందన్నారు.

తెలుసుకోండి

### వైసిపి ఆధ్వర్యంలో రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది

డెంకాడ మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్ అధ్వర్యంలో ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందన్నారు. యువత ఉద్యోగాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత రాష్ట్రంలో ఉపాధిలేక యువత వలస బాటపడుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు పతివాడ అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

అన్యాయం

### వైసిపి ప్రభుత్వం గిరిజనులకు చేసిందేమీ లేదు

గుమ్మలక్ష్మీపురం మండలం దుడ్డుకల్లు పంచాయతీలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి నిర్వహిం చారు. కురుపాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి తోయక జగదీశ్వరి హాజ రయ్యారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు అయినప్పటికీ గిరిజనులకు చేసిందేమీ లేదని, కనీసం ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని, ఉన్న పెన్షన్లను తొలగించరన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలన్నారు.

## వైసిపి నుంచి తెలుగుదేశంలో చేరిన 400 కుటుంబాలు

తెలుగుదేశం పార్టీలో 400 కుటుంబాలు చేరాయి. గజపతినగరం నియోజకవర్గ పరిధిలోని బొండపల్లి మండలం కనిమెరక మాజీ ఎంపీటీసీ గొర్లె సత్యవతి, ఎం. కొత్తవలస గ్రామానికి చెందిన వైసిపి నాయకులు దాసరి శ్రీను (పండు)లతో పాటు పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. విజయనగరం అశోక్ బంగ్లాలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు.

ఏం చేయాలి

### వైసిపిలో గుర్తింపు కరువు

ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వైసిపి ప్రజావ్యతిరేక విధానాలతో తాము విసిగి పోయామన్నారు. పార్టీలో తమకు గుర్తింపు కరువైం దని, తమను పట్టించు కునేవారే లేరని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం తథ్యమన్నారు.



LISTEN

విజయనగరంలోకి అశోక్ బంగ్లాలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జగపతినగరం నియోజకవర్గ పరిధిలోని బొండపల్లి మండలం నుంచి సుమారు 400 కుటుంబాలు వైసిపి నుంచి టిడిపిలో చేరాయి.



## సంక్షేమం పేరు చెప్పి ప్రభుత్వం ప్రజలను దోచుకుంటుంది

సంక్షేమం పేరు చెప్పి ప్రభుత్వం ప్రజలను దోచుకుంటోందని శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. శృంగవరపుకోట టిడిపి అధ్యక్షుడు జిఎస్ఎస్ నాయుడు ఆధ్వర్యంలో శృంగవరపుకోట మండలం పెదఖండేపల్లిలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండబడుతూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీఎం జగన్ రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోవడంలేదని ఆమె ధ్వజమెత్తారు. ముఖ్యంగా యువతకు ఉపాధి కల్పన లేకపోవడంతో పొరుగు రాష్ట్రాలకు తరలిపోయే పరిస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు చంద్రబాబు 9261292612ను ఏర్పాటు చేశారని ఆమె తెలిపారు. ఈ నెంబరుకు ప్రజలు మిస్డ్ కాల్ ఇచ్చి తమ సమస్యలను తెలియజేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

ఒక్క ఛాన్స్ అంటూ అధికారం చేపట్టి అభివృద్ధిని గాలికొదిలేశారు. పేదలకు అందని పథకాలతో బొటన్ నొక్కి మోసం చేస్తున్నారు. త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారు.
-మంతెన రామరాజు, ఉండి ఎమ్మెల్యే



సంక్షిప్తం

చిరస్మరణీయం

### 9 నెలల్లో అధికారం చేపట్టిన ఎన్‌టీఆర్

తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి 40 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధా కృష్ణ అత్తిలిలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ 1982లో తెలుగు దేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లో అధికారంలోకి తీసుకు వచ్చిన స్వర్గీయ ఎన్‌టి రామా రావు చిరస్మరణీయుడు. నేటికి పార్టీ 40 సంవత్సరాలు పూర్తి చేసుకుందని అన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవ నినాదంతో పార్టీని స్థాపించారన్నారు.

అస్తవ్యస్తం

### అత్తిలి పట్టణంలో అభివృద్ధి శూన్యం: ఆరిమిల్లి

అత్తిలి పట్టణంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధా కృష్ణ పాల్గొన్నారు. పట్టణంలో ఇంటింటికి వెళ్తూ ముఖ్యంగా అత్తిలి పట్టణంలో పారిశుధ్యం లేదని అన్నారు. మంత్రి గ్రామం లోనే ఈ విధంగా ఉంటే, నియోజకవర్గ పరిస్థితిని ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు. అత్తిలిలో రూ.2 లక్షలతో కాలువ మీద బ్రిడ్జిలు మాత్రమే నిర్మించారని, ఆ బ్రిడ్జి తప్ప ఎటువంటి అభి వృద్ధి పట్టణంలో జరగలేదన్నారు.

ఉత్సాహం

### పార్టీ కుటుంబ సభ్యులతో బొరగం జన్మదిన వేడుకలు

బుట్టాయగూడెం క్యాంపు కార్యాలయంలో పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. 6 వేల మంది పార్టీ కుటుంబ సభ్యుల సమక్షంలో ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనే యులు, పోలవరం నియోజ కవర్గం పరిశీలకులు కోళ్ళ నాగేశ్వరరావు, గోపాలపురం నియోజకవర్గం ఇంచార్జి మద్దిపాటి వెంకటరాజు గార్ల మధ్యన కేక్ కట్ చేశారు.

# గురవాయిగూడెం బూత్ ఇన్‌ఛార్జ్‌లు క్లస్టర్ల సమావేశంలో దిశ నిర్ధేశం

-పార్టీని బలోపేతం చేయాలి
-పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు

జంగారెడ్డిగూడెం మండలం గురవాయి గూడెం గ్రామంలో తెలుగుదేశం మండల పార్టీ ఆఫీస్‌లో మంగళవారం బూత్ ఇన్చార్జులు, బూత్ క్లస్టర్ల సమావేశం నిర్వహిం చారు. ముఖ్య అతిథులుగా చింతలపూడి నియోజకవర్గ పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో టిడిపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కుక్కల మాధవరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. బూత్ ఇన్చార్జిలు, బూత్ కస్టర్‌లు చేయవలసిన పని గురించి వివరించారు. పార్టీని ఏవిధంగా ముందుకు తీసుకువెళ్లాలో దిశ నిర్ధేశం చేశారు.



LISTEN

కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు చిటికెన శ్రీనివాసరావు, గొల్లమందల శ్రీనివాసరావు, ముళ్ళపూడి శ్రీనివాసరావు, భూస సత్యనారాయణ రెడ్డి, చిటికెన సురేష్, బాడా శ్రీనివాసరావు నిమ్మగడ్డ నవీన్, రాగాని శ్రీను తదితరులు.

## జీవో1పై చర్చకు చంద్రబాబు, పవన్ కలిస్తే వైసిపికి ఉలుకెందుకు?

ఉంగుటూరు మండలం దొంత వరం పంచాయతీలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు పాల్గొన్నారు. అనంతరం దొంత వరం పంచాయతీలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని గ్రామంలో ఇంటి ఇంటికి తిరు గుతూ ప్రజల సమస్యలను తెలు సుకున్నారు. గన్ని మాట్లాడుతూ, చంద్రబాబు, పవన్ జీఓ 1 మీద కలిసి పోరాడుదామని కలిస్తే వైసిపికి ఏమిటి మంట. జీఓ 1 ప్రతిపక్షానికేనా, అధికార పక్షా నికి వర్తించదా. రాష్ట్రంలో సేవా కార్యక్రమాలు చేద్దామన్నా జగన్ దెబ్బకు రావడం లేదన్నారు.

సహాయం

### మొబైల్ క్యాంటీన్ వద్ద అన్నదానం

మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు పుట్టినరోజు సందర్భంగా పాలకొల్లు మొబైల్ క్యాంటీన్ వద్ద గవర్నమెంట్ హాస్పిటల్‌లో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంగర, ఎమ్మెల్యే నిమ్మల,కడలి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహం

### కలిసిపూడి గ్రామంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి విశేష స్పందన

ఉండి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కరిమెరక నాగరాజు ఆధ్వర్యంలో కలిసిపూడి గ్రామ పార్టీ అధ్యక్షులు కేశనబోయిన వెంకట సత్యనారాయణ అధ్యక్షతన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్ళి పార్టీ అందించిన అభిప్రాయ సేకరణ పత్రం ద్వారా వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్‌లు కట్టా రాంబాబు, గురుగుబిల్లి వెంకట సత్యనారాయణ, కొమ్మర రవితేజ, జిడీల్లి చంద్రశేఖర్, సాయి, యూనిట్, ఇంచార్జ్‌లు, బూత్ కన్వీనర్‌లు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.




LISTEN

ఉంగుటూరు మండలం దొంతవరంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ఎమ్మెల్యే మంతెన రామరాజు, ఏలూరు జిల్లా ఇన్‌చార్జి గన్ని తదితరులు

చైతన్యరథం

https://www.telugudesam.org/



ప్రశ్నించిన మహిళపై వైసిపి నేత దేవినేని అవినాష్ అను చరులు దాడి చేశారు. గాయపడిన మహిళను ఆసుపత్రికి కాకుండా పోలీస్ స్టేషన్‌కు తరలించడం దుర్మార్గం.

\- గద్దె రామ్మోహన్, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే

## సంక్షిప్తం

కలిసికట్టుగా

### సమష్టి కృషితో టిడిపికి విజయాన్ని అందిద్దాం

క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్ల సమష్టి కృషితో తిరిగి టిడిపిని అధికారంలోకి తీసుకురావచ్చని పార్టీ తిరువూరు ఇన్‌చార్జి శావల దేవదత్ అన్నారు. కొర్లమండ గ్రామం క్లస్టర్ ఇన్‌చార్జి కవులూరి రాజా చంద్రమౌళి ఆధ్వర్యంలో యూనిట్, బూత్ కన్వీనర్ల సమావేశం జరిగింది. తొలుత టిడిపి వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసి నాలుగు దశాబ్దాలైన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు.

ఒక్కటిగా

### ఎన్టీఆర్ ఆశయ సాధనకు టిడిపికి పట్టం కట్టాలి

ఎన్టీఆర్ ఆశయాలు సాధించాలంటే టిడిపికి పట్టం కట్టాలని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు పిలుపునిచ్చారు. టిడిపి ప్రభుత్వం ఏర్పాటై నాలుగు దశాబ్దాలు పూర్తయిన సందర్భంగా బందరులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, బొడ్డు నాగరాజు, అద్దేపల్లి తారాదేవిను కొల్లు రవీంద్ర, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు సత్కరించారు.

ఆనందంగా

### 215 రోజులుగా నిరాటంకంగా అన్న క్యాంటీన్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంగళగిరి పట్టణంలో ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్‌కు విశేష స్పందన లభిస్తోంది. అధికార పార్టీ అడ్డుపడుతున్నా 215 రోజులుగా పేదలకు ఇక్కడ భోజనం పెడుతున్నారు. రుచిగా, శుచిగా ఉండటంలో పేదలు, అభాగ్యులు, అనాథలు, స్థానికులు వచ్చి, అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు. మంగళవారం నాటి భోజనానికి షద్దిపోటి నరేష్ సహకరించగా, జనాలు అధిక సంఖ్యలో వచ్చి భోజనం చేశారు.

# అన్ని వ్యవస్థలనూ నిర్వీర్యం చేస్తున్న జగన్ ప్రభుత్వం: దేవినేని ఉమా

పర్యటన

రాష్ట్రంలో అన్ని వ్యవస్థలనూ నిర్వీర్యం చేస్తున్న జగన్ సైకో పాలనకు యువత చరమగీతం పాడాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పిలుపు నిచ్చారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం మంగళవారం జి.కొండూరు మండలం వెంకటాపురం గ్రామంలో జరిగింది. దేవినేని ఉమా మాట్లాడుతూ ఎమర్జెన్సీని మించిన దారుణ పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయన్నారు. అన్యాయాన్ని ప్రశ్నిస్తే హింసించడం, ప్రతి అంశంలోనూ కోర్టు ధిక్కారం ముఖ్యమంత్రికి నిత్యకృత్యాలుగా మారాయని మండిపడ్డారు. రాష్ట్రంలో పేదవాడు ఇల్లు కట్టుకునే పరిస్థితి లేదని, కృష్ణానది దగ్గరలోనే ఉన్నా ఇసుక దొరకని పరిస్థితి ఏమిటో విడ్డూరంగా ఉందన్నారు. టిడిపి హయాంలో లారీ డ్రైవర్లు ఓనర్లయ్యారని, జగన్ వచ్చాక ఓనర్లు డ్రైవర్లుగా, కూలీలుగా మారారని పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి అవకాశాలు లేవని, వారెన్నో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. జీవో నెంబరు 1ను తీసుకొచ్చి ప్రతిపక్ష పార్టీల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

ఆగ్రహం

### చంద్రబాబు, పవన్ కలిస్తే భయమా?

చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిస్తే వైసిపి నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని దేవినేని ఉమా పేర్కొన్నారు. చీకటి జీవో ద్వారా చంద్రబాబు పర్యటనను అడ్డుకున్నందుకు పవన్ సంఘీభావం తెలిపారన్నారు.



LISTEN

టిడిపి క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్‌చార్జుల సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జి శావల దేవదత్. టిడిపి విజయానికి పలు సలహాలు, సూచనలిచ్చారు.



LISTEN

టిడిపి విజయానికి కృషి చేయాలంటూ నందిగామలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం జరిగిన స్థానిక నాయకుల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

మండిపాటు

### ఎన్నికల్లో వైసిపికి డిపాజిట్లు కూడా రావు: సౌమ్య

వచ్చే ఎన్నికల్లో వైసిపికి డిపాజిట్లు కూడా రావని, పోటీచేసే అభ్యర్థులే కరువవుతారని టిడిపి నందిగామ ఇన్‌చార్జి తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ పట్టణంలోని కాకాని నగర్ కార్యాలయంలో మంగళవారం ఆమె స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించారు. టిడిపి పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక, అన్యాయ పాలన కొనసాగుతోందని, దీనికి చరమగీతం పాడటానికి ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. నయా దోపిడీదారులను ప్రజలు చీత్కరించుకునే పరిస్థితి ఉందన్నారు. ఓటు అనే ఆయుధంతో వారిని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. మొండితోక సోదరులు నందిగామను మొండి గోడలుగా మార్చారని, ప్రజలే వారికి బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో వైసిపి భూస్థాపితమయ్యేలా చేయడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని, సమయం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషిచేసి పార్టీని, చంద్రబాబును తిరిగి అధికారంలోకి తీసుకురావాలని సూచించారు. యువనేత నారా లోకేశ్ చేపట్టే పాదయాత్రకు అశేషంగా తరలివచ్చి మద్దతు పలకాలని కోరారు. టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

నవరత్నాల పేరుతో ప్రజలను మానసికంగా కుంగదీసేందుకు ప్రభుత్వం కుట్రపూనింది. ప్రజల తాత్కాలిక అవసరాలను తీరుస్తూ శాశ్వత సమస్యలను పరిష్కరించడంలో విఫలమైంది.

\- కందుల నారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే





LISTEN

రాపూరు మండలంలోని రాపూరుటౌన్‌లో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

# దళిత నాయకుడు ఎం.ఎస్ రాజుపై ఖాకీల క్రౌర్యం

అన్యాయం

రోజంతా రోడ్లపై తిప్పుతూ ఇబ్బందులకు గురి చేసిన పోలీసులు దళితులపై హత్యలు. వేధింపులు. ప్రభుత్వ దమన కాండను నిరసిస్తూ మంగళవారం టీడీపీ ఎస్సీ సెల్ అధ్వర్యంలో ఛలో కావలి కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా కావలి బయలుదేరిన ఎస్సీసెల్ అధ్యక్షుడు ఎం.ఎస్ రాజును సోమవారం అర్ధరాత్రి సమయంలో వింజమూరు వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుంచి మంగళవారం రాత్రి వరకు ఎం.ఎస్ రాజు ఎక్కడ ఉన్నారో తెలియకుండా వివిధ మార్గాల్లో తిప్పుతూ కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లోని వింజమూరు, సీతారామపురం, సోమశిలలోని పలు స్టేషన్లో ఉంచుతూ నిద్రాహారాలు లేకుండా ఇబ్బందులకు గురిచేశారు. రోజంతా వాహనాల్లో తిప్పుతూ చివరకు వింజమూరు తరలించి అక్రమ కేసు బనాయించేందుకు పోలీసులు యత్నించారు. దళితులకు అన్యాయం జరుగుతుంటే వారికి అండగా ఎం.ఎస్ రాజు నిలబటాన్ని జీర్ణించుకోలేని వైసీపీ ప్రభుత్వం పోలీసుల్ని అడ్డుపెట్టుకుని అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని టీడీపీ నేతలు మండిపడ్డారు. దళిత ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ నేడు దళిత ద్రోహిగా మారాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నడని, వ్యక్తిగత స్వేచ్ఛను హరిస్తున్నడని అంటూ వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.

తెలుసుకోండి

## పరాకాష్ఠకు వైసిపి అరాచకాలు

కావలిలో వైసిపి అరాచకాలు పరాకాష్ఠకు చేరాయని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. పోలీసులతో వేధింపులు. కక్ష సాధింపుతో దళితులకు బ్రతికే హక్కు లేకుండా చేయడం దుర్మార్గమని ఆయన అన్నారు.



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు నియోజకవర్గంలోని కొమరోలు మండలం దద్దవాడ పంచాయతీలోని పొట్టిపల్లిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ముత్తుముల, ఇతర నేతలు

## దళితులపై దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయి

నెల్లూరు జిల్లాలో ఉదయగిరి నారాయణ దగ్గర నుంచి కావలి ఘటన వరకు అనేకమంది దళితులపై, దౌర్జన్యాలు దాడులు, హత్యలు పెట్రేగిపోతున్నాయని అబ్దుల్ ఆజీజ్ ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్యాయాన్ని ప్రశ్నించిన వారిపై కూడా అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు.నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే స్వాతిముత్యం కమలహాసన్ తో పాటు ప్రతి ఒక్కరు ఉదయగిరి నారాయణ విషయంలో అన్యాయం చేశారని మరోసారి విమర్శలు గుప్పించారు.

ఇలాగైతే ఎలా?

ఇందేంటిది

## ప్రతిపక్షాలపై కేసులు పరిపాటిగా మారాయి

అద్దంకిలోని టీడీపీ కార్యాలయం వద్ద పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. టీడీపీ పట్టణ అధ్యక్షులు చిన్ని శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పనితీరుపై ప్రజల్లో చైతన్యం తీసుకురావటమే ధ్యేయంగా కార్యకర్తలు పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ నేతలపై కేసులు బనాయించటం పెట్టడం పరిపాటిగా మారిందన్నారు.

అన్యాయం

## దళితుల మీద దాడులు అధికం అయ్యాయి

జగన్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దళితుల మీద దాడులు అధికమయ్యాయని టీడీపీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఆరోపించారు. దగదర్తి మండలం ఉలవపాళ్ళ గ్రామం హైవే దగ్గర పెట్రోల్ బంకులో పనిచేస్తున్న గోచిపాతల తేజ పై దాడి చేసిన వైసిపి ఎంపీటీసీ మహేష్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తేజ కుటుంబానికి న్యాయం జరిగేలా పోలీసు యంత్రాంగం భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

మంచి రోజు

## తెలుగుదేశంలో చేరిన 80 కుటుంబాలు

కోవూరు టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పోలం రెడ్డి దినేష్ రెడ్డి కొడవలూరు మండలంలో పర్యటించారు. అనంతరం ఆయన ఆధ్వర్యంలో జ్యోత్స్న నగర్ పంచాయతీ పరిధిలో ఉన్న 80 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. వారికి దినేష్ రెడ్డి టీడీపీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. పార్టీలో చేరిన ప్రతీ ఒక్కరికీ అండగా ఉంటానని. వారి గౌరవం ఉంటుందన్నారు.

చైతన్యరథం

వైసిపి పాలనలో రాయలసీమను మరింత వెనక్కి తీసుకెళ్తు న్నారు. ఇక్కడి కార్యాలయాలను విజయవాడ, విశాఖకు తరలించడంపై మేము పోరాటం చేస్తాం.

- అమీర్‌బాబు, టిడిపి నాయకుడు



https://www.telugudesam.org/

## సంక్షిప్తం

అప్పటి మాట

### టిడిపి ప్రభుత్వ హయాంలోనే గ్రామాభివృద్ధి

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో భాగంగా శ్రీకాళహస్తి నియోజక వర్గం తొట్టంబేడు మండలంలోని కంచనపల్లి పంచాయతీలో టిడిపి మండల అధ్యక్షుడు గాలి మురళీనాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి హయాంలోనే తమ గ్రామంలో అభివృద్ధి జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా, బొజ్జల సుధీర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

అక్రమ కేసు

### రాజంపేట కోర్టుకు హాజరైన టిఎన్ఎస్ఎఫ్ నేతలు

టిఎన్ఎస్ఎఫ్ నేతలు మంగళ వారం రాజంపేట కోర్టుకు హాజరయ్యారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను కాపాడాలని నిరసన వ్యక్తంచేసిన టీఎన్ఎస్ఎఫ్ నేతలపై పోలీసులు అక్రమ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో టిడిపి లీగల్ సెల్ రాజంపేట పార్ల మెంట్ అధ్యక్షుడు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రోగ్రా మ్స్ కమిటీ కో-ఆర్డినేటర్ రేవూరి వేణుగోపాల్, రాజంపేట పార్లమె ంట్ అధ్యక్షుడు పోలి శివకుమార్ కోర్టుకు హాజరయ్యారు.

ఆవేదనతో

### ప్రభుత్వ అసమర్థ విధానాలపై టిడిపి ప్రచారం

ఇదేం కర్మ మన రాష్ట్రానికిలో భాగంగా చిత్తూరు జిల్లాలోని ఏర్పేడు మండలం అంజిమేడు పంచాయతీలో టిడిపి నేతలు పర్యటించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి, క్లస్టర్ ఇన్‌చార్జి రెడ్డివారి గురవారెడ్డి, ఏపీ సీడ్స్ మాజీ డైరెక్టర్, సీనియర్ నాయకుడు క.శివశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ వెళ్లి వైసిపి ప్రభుత్వం పడుతున్న ఇబ్బందులను, ధరల పెరుగుదలను వివరించారు.




LISTEN

కృష్ణానది యాజమాన్య బోర్డును తరలిస్తే ఊరుకునేది లేదని, కర్నూలులో ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం కడపలోని కోటిరెడ్డి సర్కిల్‌లో నినాదాలు చేస్తున్న అఖిలపక్ష నాయకులు

వినతి

### ఎస్సీ నిధులను దుర్వినియోగం చేస్తున్న ప్రభుత్వం

ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను నవరత్నా లకు మళ్లించి దుర్వినియోగం చేయడాన్ని ఖండించాలని, దళితు లకు ఎటువంటి పథకాలను ఇవ్వలేని ఎస్సీ కార్పొరేషన్‌ను మూసివేయాలని టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు సూచనల మేరకు తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ శ్రీపతిబాబు ఆధ్వర్యంలో మంగళవారం తిరుపతి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. చంద్ర బాబు సీఎంగా ఉన్నప్పుడు దళితు లకు 27 సంక్షేమ పథకాలను ఇచ్చారని, జగన్ వచ్చాక వాటిని రద్దు చేసి, నవరత్నాలకు కేటాయించారని విన్నవించారు.

# కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని తరలిస్తే సహించం

కడపలో అఖిలపక్ష నేతల నిరసన ప్రదర్శన, కర్నూలులో ఏర్పాటుచేయాలని డిమాండ్

కృష్ణానది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) కార్యాలయాన్ని రాయల సీమలో ఏర్పాటు చేయకుండా, విశాఖకు తరలిస్తే సహించేది లేదని అఖిలపక్ష నేతలు హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం కడపలోని కోటిరెడ్డి సర్కిల్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఎన్.తులసీరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర, టిడిపి నాయకుడు బి.హరిప్రసాద్, అమీర్ బాబు, లక్ష్మిరెడ్డి, బీఎస్పీ నేత గురప్ప, లోక్‌సత్తా నేత కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలి శ్రీనివాసరావు, నజీర్ అహ్మద్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తరతరాలుగా దగాపడ్డ, వెనుకబడ్డ రాయలసీమ హక్కులు, అవకాశాలను కోల్పోయి కరువు, వలసలు ఆత్మహత్యలకు నిలయంగా మారిందన్నారు. రాయలసీమ నీటి వెతలు తీర్చేం దుకు తలపెట్టిన గాలేరు నగరి, హంద్రీనీవా, తెలుగు గంగ, కేసీ కెనాల్, వెలుగొండ ప్రాజెక్టులకు నిధులు, నికర జలాలు కేటాయించడంలో పాలకవర్గాలు ఘోరంగా విఫలమయ్యా యన్నారు. రాష్ట్ర విభజనకు ముందు, కృష్ణానదిలో రెండో అతిపెద్ద పరివాహక ప్రాంతం కలిగిన కర్నూలులో బోర్డు కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం సహేతుకమన్నారు.

హితవు

### వైసిపి నాయకులు స్పందించాలి

రాయలసీమ నుంచి ఎన్నికైన వైసిపి ఎమ్మె ల్యేలు, ఎంపీలు, మంత్రులు, ప్రజాప్రతి నిధులు కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం విశాఖకు తరలించకుండా అడ్డుకోవాలని నేతలు సూచించారు.



LISTEN

పట్టభద్రుల ఎన్నికల్లో భాగంగా రైల్వే కోడూరులో ప్రచారం చేస్తున్న టిడిపి అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డి సతీమణి ఉమాదేవి

# రాష్ట్రీయం

చైతన్యరథం
https://www.telugudesam.org/

ఆణగారినవర్గాల అభ్యున్నతి, తెలుగుజాతి ఆత్మాభిమానం పరిరక్షణ లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి తెచ్చిన మహానాయకుడు ఎన్టీఆర్.

- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి





LISTEN

తాడిగడప మున్సిపాలిటీ, యనమలకుదురు గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తదితరులు

ఆకాంక్ష

## రాష్ట్రంలో సైకిల్ పాలన రావాలి

రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆకాంక్షించారు. 'ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా మంగళవారం మార్కాపురం పట్టణంలో నిర్వహించారు. సైకిల్ ప్రభుత్వం రావాలి అని కందుల నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని 27వ వార్డ్ లో 68, 69 బూతులలో టిడిపి నాయకులు పాల్గొని ప్రజా సమస్యలను నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నిరసన

## కార్యాలయం తరలింపు ఆపాలని టిడిపి నిరసన

కమలాపురం నగర పంచాయతీ కార్యాలయాన్ని స్థానిక ఎంపీడీవో కార్యాలయం సముదాయంకు తరలింపు ఆపివేయాలంటూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. మంగళవారం ఉదయం కమలాపురం నగర పంచాయతీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖాదర్ భాష ఆధ్వర్యంలో పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ఎప్పటినుండో ప్రజలకు అందుబాటులో ఉన్న నగరపంచాయతీ కార్యాలయాన్ని ఎక్కడో మారుమూలకు తరలించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అని అన్నారు. గ్రామపంచాయతీ ఆఫీసు ప్రతిఒక్కరికి గుర్తింపు కలిగి వృద్ధులకు, వికలాంగులకు, ప్రజలకు అందుబాటులో ఉందన్నారు. నగరపంచాయతీ కార్యాలయాన్ని ఎక్కడో మారుమూలకు తరలిస్తే ఇబ్బందులు ఎదురవుతాయన్నారు.

పడకేసిన పాలన

## తిరోగమన దిశగా రాష్ట్ర అభివృద్ధి

తెలుగు ప్రొఫెషనల్ వింగ్ వినూత్న కార్యక్రమం
రాష్ట్ర వ్యాప్తంగా యువ సదస్సులు




గత మూడున్నరేళ్లగా రాష్ట్ర అభివృద్ధి తిరోగమనం పట్టిందని పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాలు రాకపోవడం రాజదని నిర్మాణం ఆగిపోవడంవంటి దుస్థితిని చూసి తెలుగు ప్రొఫెషనల్ ఒక కర్యాక్రమాన్ని రూపొందించింది. అన్ని రంగాలలో విఫలమైన రాష్ట్ర ప్రగతిని ఎండగడుతూ రాష్ట్ర సంక్షేమాన్ని కాంక్షిస్తు తెలుగు యువతను రాష్ట్ర పునర్నిర్మాణ దిశగా పయనింపచేయడమే ఈ ప్రొఫెషనల్స్ లక్ష్యం. రాష్ట్రమంతా 'రి బిల్డ్ ఏపీ' పేరుతో యువ చైతన్య సదస్సులను నిర్వహించారు. ఇందులో భాగంగా రాజమండ్రి , బాపట్ల, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గాలలో మొదటి విడత అవగాహనా సదస్సులను ప్రారంభించారు. బాపట్లలో నరేంద్ర వర్మ అతిథిగా పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి కనకమేడల, జోన్ 3 ఇన్‌చార్జి త్రినాథ్, బాపట్ల పార్లమెంట్ ఇన్‌చార్జి కళ్యాణ్ రామ్ అధ్యక్షత వహించారు, రాజముండ్రిలో జవహర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జనరల్ సెక్రటరీ కొండయ్య చౌదరి, రాజముండ్రి పార్లమెంట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ భవాని శంకర్ అధ్యక్షత వహించారు. తిరుపతిలో సుగుణమ్మ, నరసింహ యాదవ్ ముఖ్య అతిధులుగా పాల్గొనగా జనరల్ సెక్రటరీ నయూమ్, జోన్ 4 ఇన్‌చార్జి సునీల్, తిరుపతి పార్లమెంట్ ప్రెసిడెంట్ సుమంత్ అధ్యక్షతన ప్రొఫెషనల్స్ టీం సభ్యులు పాల్గొన్నారు.

హౌస్ అరెస్టు

## ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని కాకినాడ రూరల్ ఇంచార్జ్ ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. మంగళవారం కాకినాడ రూరల్ నియోజకవర్గం కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కాకినాడ రూరల్‌లో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త నాయకులు కృషి చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో రూరల్ నియోజకవర్గం తొలి గెలుపుగా చంద్రబాబునాయుడుకు అందించాలని సూచించారు. సామాన్య ప్రజలకు అర్ధమయ్యే విధంగా ప్రజల్లోకి ఇదేమి కర్మ మన ప్రభుత్వ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు.

## మీవెంటే మేము: టిడిపిలో చేరిన నడిపేపల్లి గ్రామస్తులు

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి జరగుతుందని భావించిన నడిపేపల్లి గ్రామస్తులు టిడిపిలో చేరారు. వైసిపి విధానాలతో విసిగిపోయి టిడిపిలో చేరుతున్నట్లు వారు తెలిపారు. చంద్రబాబుతోనే రాష్ట్రం బాగుపడుతుందని భావించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎం రంగనాథ్, ఈశ్వర్ క్లస్ట ర్, ధీరాజ్, పార్లమెంటరీ తెలుగు యువత శబరీష్, విశ్వనాథ్, మాజీ ప్రధాన కార్యదర్శి సోమశేఖర్, సుబ్రమణ్య శెట్టి, హరి సుబ్రహ్మణ్యం గౌడ్, ముదారందొడ్డి పార్టీ అధ్యక్షులు జ్ఞానేంద్ర గౌడ్, దామోదరం, బూత్ కన్వీనర్ మున్న రూహుల్లా, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.



LISTEN

కొత్తగా పార్టీలోకి వచ్చిన వారితో కలిసి 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1966



జనవరి 11న లాల్‌బహుదూర్‌శాస్త్రి వర్ధంతి. భారతదేశ రెండవ ప్రధాని. స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు.

వసంతాల తెలుగుదేశం


# చైతన్యరథం

బుధవారం, 11 జనవరి 2023


1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు



1984 లోక్ సభ ఎన్నికల ప్రచార సమయంలో ఏర్పాటు చేసిన సభలో వాజపేయి, చరణ్‌సింగ్‌లతో ఎన్టీఆర్


## కొత్త అప్పులకు కేంద్రం చెక్

నిర్వహణ సరిగా లేకపోవడం, అందిన కాడికి అప్పులు చేసి పీకలోతు కష్టాల్లో పడ్డ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పట్లో గట్టెక్కే సూచనలేవి కనిపించడం లేదు. దీనితో ఈ ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో సజావుగా సాగుతోందా లేదా అన్న అనుమానాలు రేగుతున్నాయి. పదవ తేదీ వచ్చినా జీతాలు, పెన్షన్లు ఇవ్వని వైసిపి సర్కార్‌కు ఈ మూడు నెలలు గడవడం ఇబ్బందిగా మారవచ్చు. సాధారణంగా ప్రతి జనవరిలో చివరి త్రైమాసికానికి కొత్త అప్పులకు కేంద్రం అనుమతి ఇస్తుంది. ఏపీ ప్రభుత్వం రూ.21 వేల కోట్లు అవసరమని ప్రతిపాదనలు పంపితే కేంద్రం రూ. 4,557 కోట్లకే అనుమతి ఇచ్చింది. అందులో రూ.2వేల కోట్లు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం తీసేసుకున్నది. ఇక మిగిలే పరిమితి 2,574 కోట్లే. అప్పుల పరిమితిలో కేంద్రం కోత పెట్టడంతో జగన్ సర్కార్ కంగుతిన్నది. ఈ పరిస్థితుల్లో ఆర్థిక నౌకను ఎలా నడిపించాలో తెలియక సర్కార్ తల పట్టుకుని కూర్చున్నది. వివిధ కార్పొరేషన్ల నుంచి రాష్ట్రం తీసుకున్న అప్పులపై కేంద్రాధికారులు ప్రత్యేకంగా ఆడిట్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల విషయాన్ని దాస్తోంది. చివరకు కాగ్ అడిగినా వివరాలు ఇవ్వకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఎన్నిసార్లు అడిగినా స్పందన లేకపోవడంతో, రుణాలు ఇచ్చిన బ్యాంకులను నుంచే సమాచారం రాబట్టాలని ఆడిట్ విభాగం సన్నాహాలు చేస్తుండటంతో ప్రభుత్వానికి ముచ్చెమటలు పోస్తున్నాయి. ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు రూ.45,303 కోట్ల అప్పులు చేసిన వైసీపీ మంగళవారం సెక్యూరిటీల వేలంతో రూ.2000కోట్లు తీసుకోవడం గమనార్హం.

## మిగిలిన కొల్లేరునూ మింగేస్తున్నారు

ఒకప్పుడు ప్రత్యేక అందాలకు, ఖండాంతర పక్షుల ఆవాసంగా ప్రసిద్ధి పొందిన అతి పెద్ద సరస్సు కొల్లేరు ఆక్రమణలతో కుంచించుకుపోయి చెరువులా మారింది. ఇప్పుడు ఉన్న ఆ కొద్దిపాటి కొల్లేరును వైసిపి నేతలు కబ్జా చేసేస్తున్నారు. 5వ కాంటూరూ పరిధిలో తవ్వకాలు నిషిద్ధం. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉన్నది. వందల ఎకరాల్లో చెరువులను తవ్వేస్తున్నారు.ఇందులో వైసిపి నేతలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నట్టు సమాచారం. ఇక్కడ ఈ విషయం అధికారులకు తెలిసిన కిక్కురుమనడం లేదు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా ఆక్రమణలపై సుప్రీంకోర్టు ఉన్నతస్థాయి కమిటీ వేసి పరిశీలన జరిపింది. ఆ కమిటీ చేసిన సిఫార్సులు అమలు జరగకపోగా ఆక్రమణల పర్వం మరింతగా మితిమీరడం శోచనీయం.

## జగన్ సైకో మానసికత మూలాలు




అంచా అయ్యేశ్వరరావు

ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వికృత మానసికత 7 సైకో లక్షణాలను గత రెండు భాగాలలో పరిశీలించాం. నేడు మరో మూడు లక్షణాలను ఉదాహరణ పూర్వకంగా చూద్దాం.

8. తమ దుశ్చర్యల తీవ్ర పరిణామాలను సైకోలు గుర్తించరు :

ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి వారిని లోబరచుకోవడం సైకోల ఉద్దేశం. అరాచక పాలనతో పరారౌతున్న పరిశ్రమలు, పెట్టుబడులు, పెరుగుతున్న నిరుద్యోగం, ఆత్మహత్యలు, దిగజారుతున్న జీవన ప్రమాణాలు, కుల, మత, ప్రాంతీయ విద్వేషాలు, విధ్వంసాలు, ప్రజా హక్కుల హననంతో పర్యవసానాలతో జగన్‌కు పనిలేదు.

9. ఇతరులను హింసించి పొందే పైశాచికానందం:

హింసకు గురై చావుకు దగ్గరలో ఉన్న అమాయకుల దైన్యస్థితిని చూసి సైకోలు పైశాచికానందం పొందుతారు. దళితులపైనే దళిత చట్టాలను ప్రయోగించటం, గుంతలమయమైన రోడ్లతో ప్రజల ఇక్కట్లు, ఇసుక లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు, నిర్మాణ కూలీలు, ఊరికి దూరంగా జగనన్న కాలనీల్లో దళితులు బ్రతకవలసిన అగత్యం... ఇవన్నీ ముఖ్యమంత్రికి పైశాచికానందాన్ని కలిగిస్తాయి.

10.ఏరుదాటిన తరువాత తెప్పను తగలేసే సైకోలు :

పాదయాత్రలో ప్రజలను ఊరించి, ఒక్క ఛాన్స్ అంటూ ప్రాధేయపడి వారి మద్దతుతో అధికారం చేపట్టి, వారిని నిట్టనిలువున ముంచటం, గత మూడున్నరేళ్లుగా సాక్షాత్కరిస్తున్న దృశ్యం. తల్లిని, చెల్లిని తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుని వదిలేసిన ముఖ్యమంత్రికి ప్రజలను అగ్గిలోనికి నెట్టటం ఓ లెక్క కాదు. ఈ విధంగా సైకో లక్షణాలను గత మూడున్నరేళ్లుగా నిత్యం నగ్న ప్రదర్శన చేస్తూ రాష్ట్ర ప్రజల భవితను ఉద్దేశ్యపూర్వకంగా విధ్వంసం చేస్తున్న ముఖ్యమంత్రిని చంద్రబాబుగారు సైకో అని పిలవటం పూర్తి సహేతుకమే.

జగన్ గారి ఈ సైకో ప్రవర్తనకు మూలాలేమిటి? ఇటువంటి మానసిక రోగపూరితమైన సైకో ప్రవర్తనను ప్రదర్శించే పలువురు వ్యక్తులను క్షుణ్ణంగా పరిశీలించి మనో విజ్ఞాన శాస్త్రవేత్తలు కొన్ని కారణాలను వెల్లడించారు. జన్యుపరమైన (వంశపారంపర్యత), వారు అనుభవిస్తున్న వాతావరణం కారణంగా ఇట్టి వికృత ప్రవర్తన ఏర్పడుతుందని శాస్త్రవేత్తలు సూచించారు. తాత రాజారెడ్డి అరాచకతలోనే సైకో జగన్ మూలాలున్నాయి. రాజారెడ్డి అమలుపరిచిన రాజ్యాంగం ద్వారా జగన్ కుటుంబం ఎంతో లబ్ధి పొందారు.

WATCH LISTEN


ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

రాష్ట్రం రివర్స్ గేర్‌లో వెళుతోంది. కేంద్రం ఇస్తున్న నిధుల్ని నొక్కేస్తున్నారు. పనులతో బాదుడే బాదుడు కార్యక్రమం నడుస్తోంది. రాష్ట్ర అభివృద్ధిపై ఏ మాత్రం దృష్టి సారించడం లేదు.

- అశోక్ గజపతిరాజు, మాజీ కేంద్ర మంత్రి



## ఏమన్నారంటే



### జగన్‌కు ఎన్నికల్లో ఘోర ఓటమి తప్పదు: యనమల

సీఎం జగన్‌కు ఈ సారి ఎన్నికల్లో ఘోర ఓటమి తప్పదని తెలుగుదేశం సీనియర్ నేత యనమల రామకృష్ణుడు అన్నారు. వైసిపి ప్రభుత్వం చేసిన తప్పిదాలు అన్నీ ఇన్నీ కావన్న ఆయన.. ప్రజా వ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉందన్నారు. జాతీయ పార్టీలు పొత్తులు పెట్టుకుంటుంటే.. ప్రాంతీయ పార్టీలు పెట్టుకోకూడదా అంటూ యనమల నిలదీశారు. జగన్ క్రిమినల్ కాబట్టి కలవడానికి ఎవరైనా భయపడతారని విమర్శించారు. చంద్రబాబు, పవన్ కలవాలి అంటే జగన్ అనుమతి తీసుకోవాలా అని నిలదీశారు. చంద్రబాబు, పవన్ భేటీతో ఓడిపోతామనే భావనలోకి సీఎం జగన్ వెళ్లారని ఎద్దేవా చేశారు. జగన్.. మోదీ, అమిత్ షాను ఎందుకు కలుస్తున్నారని ప్రశ్నించారు.



### జగన్ నిరంకుశ పాలనతో రాజ్యాంగం అపహాస్యం: బోండా

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ నిరంకుశ పాలనతో రాజ్యాంగం అపహాస్యం పాలవుతోందని మాజీ ఎమ్మెల్యే బోండా ఉమా అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుంచి ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కడం చరిత్రలో లేదన్నారు. జగన్ వైఫల్యాలవల్ల పేదవాడి జీవితాలు తల్లకిందులైయ్యాయి అన్నారు. ప్రభుత్వ వ్యవస్థల్ని దుర్వినియోగం చేసిన ఘనత జగన్‌దే అని విమర్శించారు. జీవో నెం.1 ప్రశ్నించే ప్రతిపక్షాలకు మాత్రమేనా అధికార పార్టీకి వర్తించదా అని మండిపడ్డారు. జగన్ పాలనలో అనేక మంది ప్రమాదాల్లో చనిపోయారు. ఎవరి మీద కేసు పెట్టాలని ప్రశ్నించారు. సభలకు, కార్యక్రమాలకు అనుమతివ్వాలని డిమాండ్ చేశారు.



### పేదవారి పెన్షన్ ఘనత ఎన్టీఆర్‌దే: దేవినేని

పేదవారికి నేడు పెన్షన్ వస్తుందంటే అది ఎన్టీఆర్ ఘనతే అని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. తొలుత 30 రూపాయలతో రాష్ట్రంలో పెన్షన్ కార్యక్రమాన్ని మొదలు పెట్టింది స్వర్గీయ ఎన్టీఆర్ అన్నారు. మద్దులపర్వ గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి యువనేత నారా లోకేశ్ పాదయాత్ర 'యువగళం'లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరు చేద్దామని పిలుపునిచ్చారు. పోలవరం మీద ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. 12వ తమ్మిలేరు అక్విడెక్టు వద్ద పరిశీలన ఉంటుందన్నారు.



### ఎంఎస్ రాజుకు ఏం జరిగినా డీజీపీదే బాధ్యత: అచ్చెన్న

ఎస్సీలపై ప్రభుత్వం అణచివేత చర్యలకు నిరసనగా టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో చేపట్టిన చలో కావలి కార్యక్రమంలో కోసం బయలుదేరిన టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్ రాజును సోమవారం అర్ధరాత్రి కొందరు పోలీసులు కిడ్నాప్ చేసి తీసుకెళ్లడం రాష్ట్రంలో నెలకొన్న స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజానికి పరాకాష్టని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజును పోలీసులు ఏం చేశారో ఇప్పటివరకు సమాచారం లేదు. గత కొంతకాలంగా రాష్ట్రంలో అణచివేతకు గురైన దళితుల గొంతుకగా పోరాడుతున్న రాజుపై ప్రభుత్వం పథకం ప్రకారమే వేధింపు చర్యలకు పాల్పడుతోంది. దళితుల హక్కుల కోసం పోరాడుతున్న రాజుకు ఏం జరిగినా రాష్ట్ర డీజీపీదే బాధ్యత అన్నారు.

## ఇదేం ఖర్మ



LISTEN

తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌తో నందమూరి తారక్ మంగళవారం భేటీ అయ్యారు. వారిద్దరు రాష్ట్ర రాజకీయాల గురించి చర్చించారు.



LISTEN

కదిరిలోని బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం కనిపించింది. ఆరుబయట మట్టి, చెత్తకుప్పల పక్కన కూర్చుని మధ్యాహ్న భోజనం తిన్నారు. నిత్యం ఇదే పరిస్థితి.

# వలస బాట పట్టిన పల్లెలు

## హామీలన్నీ వట్టి మాటలు



### ఆవేదన

వలసలకు అడ్డుకట్టవేస్తామని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి చర్యలు తీసుకుంటున్నట్లు, తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సుభిక్షింగా ఉన్నట్లు ప్రభుత్వం గొప్పలు చెప్పకుంటుంది. కర్నూలు జిల్లా కౌతాళం మండలంలోని అగలసదిన్నె , దమ్ములదిన్నె గ్రామాల్లో దాదాపు వంద కుటుంబాలు మంగళవారం పట్టణాలకు వలస వెళ్లారు. చేసేందుకు స్థానికంగా పనులు లేకపోవడం , అధిక వర్షాల వల్ల పంటలు తడిచిపోవడంతో వ్యవసాయ పనులు కూడా లేవని కూలీలు వాపోయారు. బతికేందుకు బెంగళూరు, హైదరాబాద్ వంటి పట్టణాలకు వెళ్తున్నట్లు చెప్పారు. వలసలతో గ్రామాలు ఖాళీ అవుతున్నాయి. అయినా సంబంధిత అధికారులు వలసల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. కనీసం ఉపాధి పనులు చేపట్టి కూలీలకు గిట్టుబాటు వేతనం అందిస్తే స్థానికంగా పనులు చేసేందుకు చాలామంది కూలీలు ఆసక్తి కనబరుస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వలసల నివారణకు చర్యలు తీసుకుని , ఉపాధి పనులు కల్పించాలని వామపక్ష పార్టీల నాయకులు కోరుతున్నారు.



బాలింతలు రైస్‌కు బదులుగా బార్లీ, బ్రౌన్‌రైస్ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. సీజనల్ ఫ్రూట్స్, ఆకుకూరలు, మెంతులు ప్రతిరోజు ఏదో ఒక రూపంలో తీసుకోవాలంటున్నారు.



# పసి జ్ఞాపకాలను ఫొటోలుగా మలుస్తూ

ముద్దులొలికే చిన్నారులను ఫొటోలో చూసుకుంటూ మురిసిపోతారు కన్నవాళ్లు. పసినవ్వుల్ని అందమైన ఫొటోలుగా మలుస్తూ పేరెంట్స్‌కు కొత్త అనుభూతిని అందిస్తోంది మెటర్నిటీ ఫొటోగ్రాఫర్ అమృతా సమంత్. మెటర్నిటీ, చిన్నపిల్లల ఫొటోషూట్‌కు ఆదరణ పెరుగుతున్న ఈ సమయంలో మాతృత్వపు మధురక్షణాలు, పసికందుల ఫొటోలను జీవితకాల జ్ఞాపకంగా అందిస్తున్నారు. "చిన్న పిల్లలను ఫొటోలు తీయాలంటే ఫొటోగ్రఫీ తెలిస్తే చాలదు వారిని అర్థం చేసుకోవడం కూడా తెలియాలి. పిల్లల ఫొటోలు చక్కగా రావాలంటే ముందుగా వారిని గౌరవించాలి. నా స్టూడియోలోకి పిల్లలు రాగానే వారిని ఫొటో కోసం హడావిడి చేయను. వారిని చూసి నవ్వుతాను. వారు కొత్తవాతావరణానికి అలవాటు పడేలా చేస్తాను. వారి తల్లిదండ్రులతో ఫొటోషూట్ గురించి కాసేపు మాట్లాడిన తరువాతే ఫొటోలు తీస్తాను. కొందరు తమ పిల్లలతో మిల్క్‌బాత్ షూట్, కేక్ స్మాష్ వంటి ఫొటోషూట్స్ చేయండని అడుగుతుంటారు. అయితే పిల్లలకు అలవాటులేని తెలియని వాటితో ఫొటోషూట్ చేస్తే వారు భయపడి, బిగుసుకుపోయే అవకాశం ఉంది. అందుకే ఈ విషయంలో పిల్లలను ఒత్తిడి చేయొద్దని తల్లిదండ్రులకు చెబుతాను.

**వాస్తవాలు**

మగవాళ్లు ఎక్కువగా ఉండే ఈ రంగంలో నేను రాణించడమే కాదు ఎక్కువగా మహిళలకే అవకాశాలు ఇస్తుంటాను. ఆడవాళ్లు కుటుంబాన్ని చూసుకుంటూనే ఉద్యోగం కూడా చేయగలరని చాటడమే నా ఉద్దేశం. కొత్తగా ఫొటోగ్రఫీని ఎంచుకునేవాళ్లకు నేను చెప్పేదేమంటే నిరంతరం శ్రమ, ఓపిక ఫొటోగ్రఫర్లకు రెండు కళ్ల లాంటివి.





**ప్రశ్న సమాధానం**

## అవాంఛిత రోమాలు ఎలా తొలగించాలి?

మహిళలు ఆసక్తి చూపించేది తమ అందం పైనే. అందరిలో తానే అందంగా కనబడాలని అనుకుంటారు. ఎంత అందంగా ఉన్నా, ముఖంపై వెంట్రుకలు ఉంటే అవి వారి అందాన్ని తగ్గిస్తాయి. కొంతమందికి పెదవులపై అవాంఛిత రోమాలు. ఉండటంతో చాలా గిల్టీగా ఫీలవుతారు. అవాంఛిత రోమాలు ఉన్నట్లయితే మీ అందమైన ముఖాన్ని దాచి వేయకుండా సహజ పద్ధతిలోనే అవాంఛిత రోమాలను తొలగించుకోవచ్చు. ఒక చెంచా పసుపు, శనగపిండి, బియ్యం పిండిలో పాలు కలిపి ఆ మిశ్రమాన్ని అవాంఛిత రోమాలపై అప్లై చేసి 20 నిమిషాల తర్వాత మృదువుగా - మర్దన చేసి కడిగివేయాలి. వారానికి ఒకటి లేదా రెండు సార్లు చేస్తే అవాంఛి రోమాలు తగ్గుతాయి. కొందరిలో హార్మోన్స్ ప్రభావంతో ముఖంపై అవాంఛిత రోమాలు వస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

## డయాబెటిక్ రోగులకు బెస్ట్ ఫుడ్ కాకరకాయ చిప్స్

**హెల్దీ ఫుడ్**

కావాల్సిన పదార్థాలు

కాకరకాయలు - వంద గ్రాములు

పసుపు - అర స్పూను

ధనియాల పొడి - అర స్పూను

కారం - అర స్పూను

జీలకర్ర పొడి - అర స్పూను

నూనె - డీప్ ఫ్రై చేయడానికి సరిపడా

బియ్యప్పిండి - యాభై గ్రాములు

కార్న్ ఫ్లోర్ - యాభై గ్రాములు

1. కారకకాయలను బాగా శుభ్రం చేసి గుండ్రంగా కట్ చేసుకోవాలి. మధ్యలో గింజలను తీసి వేయాలి. 2. అప్పుడు చక్రాల్లా వస్తాయి కాకరకాయ ముక్కలు.
3. వాటిని ఉప్పు కలిపిన నీళ్లలో అయిదు నిమిషాలు నానబెట్టుకోవాలి. ఇలా చేయడం వల్ల చేదు పోతుంది.
4. నీటిని వడకట్టేసి గుండ్రని కాకరముక్కలను ఒక గిన్నెలో వేసుకోవాలి.
5. ఆ గిన్నెలో జీలకర్ర పొడి, పసుపు, కారం, ధనియాల పొడి, కాస్త ఉప్పు వేసి కలపాలి. 6. బియ్యప్పిండి, కార్న్ ఫ్లోర్ వేసి ముక్కలకు పట్టేలా కలపాలి.
7. కళాయిలో నూనె వేసి ముక్కలను వేసి వేయించాలి. 8. క్రిస్పీగా వేపుకున్నాక తీసి ఆయిల్ పీల్చే కాగితంపై వేయాలి.
9. నూనె మొత్తం పీల్చుకున్నాక వాటిని తినేయడమే.



**హెల్ప్ డెస్క్**

## కాబోయే అమ్మలూ ఆహార జాగ్రత్తలు తప్పనిసరి

సాధారణంగా గర్భం దాల్చాక పోషకాహారం మీద దృష్టి పెడుతుంటారు. కానీ వాస్తవానికి ముందే అంటే అండం విడుదలై ఫలదీకరణం చెందిన మొదటి 15 రోజుల్లోనే బిడ్డ శరీర నిర్మాణానికి సంబంధించిన బ్లూప్రింట్ మొత్తం తయారవుతుంది. అంటే ముందు నుంచే బరువు, ఆహారం విషయంలో జాగ్రత్త తీసుకోవాలి. అప్పుడే కాబోయే అమ్మ ఆరోగ్యంగా ఉండటమే కాకుండా బిడ్డ ఎదుగుదలకూ పోషకాలను అందించగలదు. అంతేకాదు, తన శరీరంలో శక్తి నిల్వలు పెంచుకోవడమూ చాలా అవసరం. బిఎమ్‌ఐ 18 కంటే తక్కువగా ఉన్నప్పుడు చాలా తక్కువ బరువుగా నిర్ధారిస్తారు. కాబట్టి గర్భం దాల్చాలనుకునే మహిళ ఎత్తుకు తగిన బరువు ఉండాలి. ఇలాంటివాళ్లు తమ ఆహారంలో మాంసకృత్తులు, ఇనుము, ఫోలిక్ యాసిడ్, విటమిన్లు, జింక్, ఒమేగా-3 కొవ్వుల్ని తీసుకోవాలి.

చైతన్యరథం

https://www.telugudesam.org/

బీజేపీ గంగానది లాంటిది. తమ పార్టీలో చేరితే పుణ్యస్నానం చేసినట్టే. పాపాలన్నీ తొలగిపోతాయి. త్రిపుర కమ్యూనిస్టుల పాలనలో ప్రజల హక్కులు అణచివేశారు.

-మాణిక్ సాహా, త్రిపుర ముఖ్యమంత్రి






# తమిళనాట గవర్నర్ వర్సెస్ పాలకపార్టీ బీజేపీ, డీఎంకే పోస్టర్ల యుద్ధం

తమిళనాడు ప్రభుత్వం, గవర్నర్‌కు మధ్య అంతరం రోజురోజుకూ పెరుగుతోంది. సోమవారం అసెంబ్లీలో పాలక పక్ష సభ్యుల ప్రవర్తనకు ఆగ్రహించిన గవర్నర్ ఆర్ఎన్ రవి వాకౌట్ చేయడం తీవ్ర కలకలానికి దారితీసింది. ఇంత వరకు ఒక గవర్నర్ వాకౌట్ చేయడం చరిత్రలో జరగలేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. అధికార డీఎంకే, తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి మధ్య వాగ్వాదం సోమవారం చోటుచేసుకోగా మంగళవారం రాష్ట్ర అసెంబ్లీలో 'గెట్ ఔట్ రవి' పోస్టర్లు ప్రముఖంగా వెలిశాయి. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పాత్ర కనిపించింది. అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వంతో రవి ముఖాముఖి సోమవారం ట్విట్టర్‌లో ట్రెండింగ్‌లో ఉంది. అక్కడ అధికార డీఎంకే అధ్యక్షుడు స్టాలిన్ కూడా గవర్నర్ శాసనసభలో తన సంప్రదాయ ప్రసంగం నుంచి వైదొలగడాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానాన్ని ప్రయోగించారు. ఆయన రూపొందించిన ముసాయిదాను అలాగే ఉంచారు. అయితే, పుదుకోట్టైలో రవిని అభినందిస్తూ స్థానిక బీజేపీ కార్యకర్తలు పోస్టర్లు వేశారు. ఈ విషయంపై అధికార డీఎంకేపై విరుచుకుపడ్డారు. స్టాలిన్ కుమారుడు, రాష్ట్ర మంత్రి ఉదయ నిధి సోమవారం అసెంబ్లీ ఘటనలను కొనియాడారు "సాధారణంగా మా నాయకుడు (స్టాలిన్) తన ప్రత్యుత్తరాలతో (అసెంబ్లీలో) ప్రతిపక్షాన్ని పరిగెత్తించేలా చేస్తారు. కానీ ఈసారి గవర్నర్‌ను పరుగెత్తేలా చేశా'రని ఆయన ఒక కార్యక్రమంలో చమత్కరించారు.

పక్కన

## చంద్రబాబుకు అంతా మంచి జరగాలి: రజనీ

చాలా రోజుల తర్వాత తన ప్రియ మిత్రుడైనా చంద్రబాబునాయుడుని సోమవారం కలిశానని సూపర్‌స్టార్ రజనీకాంత్ ట్వీట్ చేశారు. ఆయనను కలవడం తనకు చాలా సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. ఆయన ఆరోగ్యంగా ఉండాలని రాజకీయ జీవితంలో సక్సెస్ అందుకోవాలని కోరుకుంటున్నట్లు అ ట్వీట్ పేర్కొన్నారు.



విచారణ

## షెహ్లా రషీద్ ప్రాసిక్యూట్‌కు అనుమతి

ఇండియన్ ఆర్మీ గురించి ట్వీట్ చేసినందుకు షెహ్లా రషీద్‌ను ప్రాసిక్యూట్ చేయడానికి ఢిల్లీ ఎల్జీ వీకే సక్సేనా అనుమతి మంజూరు చేశారు. జేఎన్‌యూఎస్‌యూ మాజీ నాయకురాలు వివిధ సమూహాల మధ్య శత్రుత్వాన్ని ప్రోత్సహిస్తున్నారని, ఆమె ట్వీట్ల ద్వారా సామరస్య పరిరక్షణకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.



అప్రమత్తం

## మాస్కో విమానానికి బాంబు బెదిరింపు

గుజరాత్‌లోని జామ్‌నగర్ విమానాశ్రయంలో బాంబు బెదిరింపుతో మాస్కో నుంచి గోవా వెళ్లాల్సిన విమానం అత్యవసరంగా ల్యాండ్ అయినట్లు పోలీసులు తెలిపారు. మొత్తం 236 మంది ప్రయాణికులు, సిబ్బంది విమానంలో ఉన్నారు. 'మాస్కో నుంచి గోవా వెళ్తున్న విమానం బాంబు బెదిరింపు కారణంగా జామ్‌నగర్ విమానాశ్రయంలో ల్యాండ్ అయింది.

దొరికిపోయారు

## ముంబై ఎయిర్‌పోర్టులో రూ.28 కోట్ల కొకైన్ పట్టివేత



ముంబై ఎయిర్‌పోర్ట్‌లో ఒక భారతీయ ప్రయాణికుడి నుంచి కొకైన్‌ను కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. ఈ కొకైన్ విలువ రూ.28.1 కోట్లు ఉంటుందని అధికారులు మంగళవారం తెలిపారు. కొకైన్‌ను ఒక సంచిలో ప్రత్యేకంగా తయారుచేసిన అరలో పెట్టుకుని తీసుకెళ్తుండగా అధికారులు పట్టుకున్నారు. నిందితుడు నైనిటాల్‌కు చెందిన వ్యక్తిగా తెలిసింది. ముంబై ఎయిర్‌పోర్ట్ కస్టమ్స్ ఈ ఏడాదిలో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకోవడం ఇది మూడోసారి. గత శుక్రవారం సుమారు రూ. 15 కోట్ల విలువైన 1.59 కిలోల కొకైన్‌తో మరో భారతీయ ప్రయాణికుడిని అరెస్టు చేశారు. జనవరి 4న నైరోబీ నుంచి ల్యాండ్ అయిన తర్వాత 4.47 కిలోల హెరాయిన్‌తో ప్రయాణికుడు పట్టుబడ్డాడు.

అజాగ్రత్త

## ప్రయాణికులు లేకుండానే విమానం టేకాఫ్

విమానం ఎక్కేందుకు వేచిచూస్తున్న ప్రయాణికులను ఎక్కించుకోకుండానే ఢిల్లీకి వెళ్లాల్సిన గో ఫస్ట్ విమానం బయలుదేరింది. ఆ విమానంలో వెళ్లాల్సిన 50 మంది ప్రయాణికులు షటిల్ బస్సులో వేచి ఉండగానే విమానం టేకాఫ్ కావడం వారిని ఆశ్చర్యపరిచింది. బెంగళూరు నుంచి ఢిల్లీ వెళ్లే గో ఫస్ట్ విమానంలో ప్రయాణికులను ఎక్కించుకోలేదని ప్రయాణికులు సోషల్ మీడియాలో ఆరోపించారు. సోమవారం ఉదయం 6.40 గంటలకు ప్రయాణికులు లేకుండా విమానం వెళ్లిపోయింది.

ప్రపంచం

చైతన్యరథం

https://www.telugudesam.org/

రష్యాను ఎదుర్కొవడానికి ఫ్రాన్స్‌తో పాటు పలు అమెరికా దేశాలు ఉక్రెయిన్‌కు ఆయుధ సాయం చేస్తున్నాయి. తేలికపాటి ట్యాంకులు, ఇతర ఆయుధాలతో ఉక్రెయిన్‌కే నష్టం.

- పుతిన్, రష్యా అధ్యక్షుడు





LISTEN

కొత్త అధ్యక్షురాలు డినా బోలువార్టే రాజీనామా చేయాలని, కాంగ్రెస్‌ను మూసివేయాలని, రాజ్యాంగాన్ని మార్చాలని డిమాండ్ చేస్తున్నారు.

# పెరూలో ఘర్షణలు: పోలీస్ కాల్పులు

## 17 మంది మృతి: ముందస్తు ఎన్నికలకు డిమాండ్

దక్షిణ పెరూలో పోలీసులతో జరిగిన ఘర్షణల్లో కనీసం 17 మంది మరణించారు. దేశంలో ముందస్తు ఎన్నికలు నిర్వహించాలని, జైలులో ఉన్న మాజీ అధ్యక్షుడు పెడ్రో కాస్టిల్లోను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరసననకారుల నిరసనలతో పెరూ మార్మోగుతోంది. విధ్వంసాన్ని నిలిపేందుకు పోలీసులు జరిపిన కాల్పుల్లో కనీసం 17 మంది మరణించారు. దక్షిణ పెరూలోని పునో ప్రాంతంలోని టిటికాకా సరస్సు ఒడ్డున ఉన్న జూలియాకా నగరంలో ఈ ఘర్షణలు సంభవించాయి. మరో 68 మంది గాయపడ్డారని పునో ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారి హెన్రీ రెబాజా ప్రభుత్వ టెలివిజన్ ఛానెల్ టీవీ పెరూకి తెలిపారు. మృతుల్లో కనీసం ఇద్దరు యువకులు కూడాన్నారని మంత్రిత్వ శాఖ తెలిపింది. కొన్ని మృతదేహాలకు బుల్లెట్ గాయాలు ఉన్నాయని పునో ప్రాంతీయ ఆరోగ్య డైరెక్టర్ ఇస్మాయిల్ కార్నెజో స్థానిక రేడియో స్టేషన్‌కి తెలిపారు. కాస్టిల్లో కాంగ్రెస్‌ను చట్టవిరుద్ధంగా రద్దు చేయడానికి ప్రయత్నించిన కొద్దిసేపటికే అతన్ని తొలగించి అరెస్టు చేసిన తర్వాత డిసెంబర్ ప్రారంభంలో నిరసనలు ప్రారంభమైనప్పటి నుంచి ఘర్షణల్లో మరణించిన వారి సంఖ్య 39కి పెరిగింది. వేలాది మంది నిరసనకారులు పోలీస్ స్టేషన్‌తో పాటు విమానాశ్రయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించారని పెరూవియన్ ప్రధాని అల్బెర్టో ఒటరోలా తెలిపారు. జూలియాకాలో పగటిపూట, నిరసనకారులు పెద్ద మెటల్ ప్లేట్లు, రహదారి చిహ్నాల వెనుక కప్పి ఉంది. "నేను కేంద్ర ప్రభుత్వాన్ని పిలవాలనుకుంటున్నాను - మనం ఇంత మంది చనిపోతే ఎలా?" జూలియాకాలోని ఒక ఆసుపత్రిలో ఇంటెన్సివ్ కేర్ విభాగం అధిపతి జార్జ్ సోటోమేయర్ పెరల్స్ అన్నారు. పెరూ మానవ హక్కుల కార్యాలయాన్ని అంబుడ్స్‌మన్ ఆఫీస్ అని పిలుస్తారు.

ఘోరం

## ఇండోనేషియాలో తీవ్ర భూకంపం

మంగళవారం తెల్లవారుజామున ఇండోనేషియాను అత్యంత శక్తిమంతమైన భూకంపం ఊపేసింది. తూర్పు ఇండోనేషియాలో తక్కువ జనాభా కలిగిన ద్వీపానికి చెందిన గ్రామ భవనాలను దెబ్బతీసింది. దీని ప్రభావం ఉత్తర ఆస్ట్రేలియాలో విస్తృతంగా కనిపించింది.



## ఆంక్షలతో మహిళల్లో మానసిక అనారోగ్యం

ఇటీవలి నెలల్లో ఆఫ్ఘనిస్థాన్‌లో మానసిక అనారోగ్య కేసులు పెరిగాయి. హెరాత్ ప్రావిన్షియల్ హాస్పిటల్‌లోని మానసిక ఆరోగ్య విభాగం అధిపతి ప్రకారం, ఆసుపత్రిని క్రమం తప్పకుండా సందర్శించే దాదాపు 100 మంది వ్యక్తులలో 8మంది శాతం మంది మహిళలు ఉన్నారు. మానసిక అనారోగ్యానికి ప్రధాన కారణాలు ఉద్యోగాల కొరత, ఆర్థిక సమస్యలు మొదలైనవని మానసిక వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ఇరాన్‌లో మరో ముగ్గురికి మరణశిక్ష

'దేవునిపై యుద్ధం' చేశారనే ఆరోపణలపై ఇరాన్ కోర్టు మరో ముగ్గురు ప్రభుత్వ వ్యతిరేక నిరసనకారులకు మరణశిక్ష విధించిందని దాని మిజాన్ వార్తా సంస్థ తెలిపింది. సెప్టెంబరు 16న 22 ఏళ్ల కుర్దిష్ ఇరాన్ మహిళ మహ్సా అమినీ మరణించిన తర్వాత జరుగుతున్న దేశవ్యాప్త నిరసనల సందర్భంగా భద్రతా దళాల సభ్యుడిని చంపినందుకు ఇరాన్ ఇద్దరు వ్యక్తులను శనివారం ఉరితీసింది.



థాయ్ ప్రధాని ప్రయుత్ చాన్-ఓచా 2019 సార్వత్రిక ఎన్నికల తర్వాత అధికారం చేపట్టడంలో తనకు సహాయపడిన సైనిక-మద్దతుగల రాజకీయ పార్టీతో విభేదించారు. సోమవారం కొత్త ప్రత్యర్థి పార్టీలో చేరారు. దాంతో ఆయన పదవిలో మరో ఏడాది కొనసాగే అవకాశం ఉంది. ప్రయుత్ మొదట 2014 సైనిక తిరుగుబాటులో ఆర్మీ చీఫ్‌గా అధికారాన్ని చేజిక్కించుకున్నారు.

దాడి కేసు

## బ్రెజిల్ హింసకు బాధ్యులైన 1500 మంది అరెస్టు

బ్రెజిల్ అధ్యక్ష భవనంపై దాడి కేసులో ఇప్పటి వరకు 1,500 మందిని అరెస్టు చేశారు. అధ్యక్ష భవనంపై దాడిని ఉగ్రవాద చర్యగా అధ్యక్షుడు లూలా అభివర్ణించారు. ఆయన వచ్చే నెలలో అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. మాజీ ప్రెసిడెంట్ జైర్ బోల్సోనారో మద్దతుదారులు సుమారు మూడువేల మంది అధ్యక్ష భవనం పరిసరాల్లో ఏర్పాటుచేసిన గుడారాలను వందలాది మంది సైనికులు, పోలీసులు తొలగిస్తున్నారు.

# చిత్రం



'ఆర్ఆర్ఆర్‌లోని 'కొమురం భీముడో' పాటలో ఎన్టీఆర్ నటన నా ఆల్ టైం ఫేవరేట్. ఎన్టీఆర్ ఒక కంటి నొస మీద కెమెరా పెడితే ఆ ఒక్క కంటి నొసతో యాక్టింగ్ చేయగలడు. ఎన్టీఆర్ అంత టాలెంటెడ్'

- రాజమౌళి, డైరెక్టర్





**14** డైరెక్టర్ వంశీ పైడిపల్లితో విజయ్ చేసిన వారసుడు సినిమా జనవరి 14న ప్రేక్షకుల ముందు కొస్తుందని తెలిపారు.



## స్టేజ్‌పై కంటతడి పెట్టుకున్న సమంత

శాకుంతలం ట్రైలర్ రిలీజ్‌లో నటి సమంత భావోద్వేగానికి గురయ్యారు. గుణశేఖర్ మాట్లాడుతుండగా సమంత కన్నీటి పర్యంతమయ్యారు. తన జీవితంలో శాకుంతలం ఓ స్పెషల్ మూవీ అని చెప్పుకొచ్చారు. దర్శకుడు గుణశేఖర్, నిర్మాత దిల్‌రాజుకు ధన్యవాదాలు తెలిపారు. కాళిదాసు 5వ శతాబ్ధంలో రాసిన శాకుంతలలానికి గుణశేఖర్ తనను ఎంచుకోవడం తన అదృష్టం అని చెప్పుకొచ్చింది. జీవితంలో తాను ఎన్ని కష్టాలు ఎదుర్కొన్నా సినిమా నన్ను ప్రేమించడం మాత్రం తగ్గలేదు. శాకుంతలంతో ఈ ప్రేమ మరింత పెరుగుతుందని సమంత ధీమా వ్యక్తం చేసింది. సమయంలో ఆడిటోరియంలో ఉన్న ఫాన్స్ అంతా సమంతాకి అండగా నిలుస్తూ స్లొగన్స్ ఇచ్చారు. సామ్ కూడా తనని తాను కంట్రోల్ చేసుకోని కాస్త రిలాక్స్ అయ్యింది. సామ్ పైకి ఎంత బాగా కనిపిస్తున్నా, ఆమె పెయిన్ అందరికీ అర్థం అవుతోంది. సమంతా వీలైనంత త్వరగా కంప్లీట్ గా రికవర్ అవ్వాలని కోరుకుందాం.



## ఆస్కార్ రిమైండర్ లిస్టులో ఆర్ఆర్ఆర్, కాంతారా, గంగూభాయ్

ఈ ఏడాది జరిగే ఆస్కార్ వేడుక కోసం అకాడమీ 301 చిత్రాల జాబితాను ప్రకటించింది. ఆర్ఆర్ఆర్, గంగూభాయ్, ద కశ్మీర్ ఫైల్స్, కాంతారా చిత్రాలూ ఆ లిస్టులో ఉన్నట్లు అకాడమీ వెల్లడించింది. చెల్లో షో, మీ వసాంత్రో, తుజియా సాతి కహి హె, రాకెట్రీ ఫిల్మ్స్ కూడా ఉన్నాయి. డాక్యుమెంటరీ జాబితాలో ఆల్ దట్ బ్రీత్స్, ద ఎలిఫెంట్ విస్పర్స్ లాంటి ఫిల్మ్స్ ఉన్నాయి. అకాడమీ అవార్డులకు తుది నామినేషన్లను జనవరి 24న ప్రకటించనున్నారు. రిమైండర్ లిస్టులో ఉన్న చిత్రాలు ఆస్కార్స్‌లో వివిధ కేటగిరీలకు పోటీపడే ఛాన్సు ఉంటుంది. కానీ తుది నామినేషన్లలకు ఆ చిత్రాలు ఎంపిక అవుతాయో లేదో గ్యారెంటీ ఉండదు.

# క్రీడలు

భారత్, శ్రీలంక మధ్య 2వ వన్డే మ్యాచ్ జనవరి 12న జరగనుంది.




## మలేషియా ఓపెన్ తొలి రౌండ్‌లో సైనా, శ్రీకాంత్ ఔట్

భారత ఏస్ షట్లరు ఇద్దరు మలేషియా ఓపెన్‌లో తొలి రౌండ్‌లోనే ఇంటిముఖం పట్టారు. సింగిల్స్ తొలి రౌండ్‌లోనే భారత్‌కు చెందిన సైనా నెహ్వాల్, శ్రీకాంత్ ఓటమి పాలయ్యారు. చైనా క్రీడాకారిణి చేతిలో సైనా జపాన్ ఆటగాడి చేతిలో శ్రీకాంత్ ఓటమిపాలయ్యారు. మహిళల సింగిల్స్‌లో చైనాకు చెందిన హాన్ యుయె చేతిలో 12-21, 21-17, 12-21 తేడాతో సైనా నెహ్వాల్ ఓటమిచెందింది. శ్రీకాంత్‌కు జపాన్‌కు చెందిన అన్‌సీడెడ్ కెంటా నిషిమోటో 42 నిమిషాల్లో 19-21, 14-21 తేడాతో షాకిచ్చాడు.

### రేపటి మ్యాచ్‌లు

ఇండియా x శ్రీలంక
(మ.1.30 నుండి)

## సెంచరీతో చెలరేగిన విరాట్ శ్రీలంక టార్గెట్ 374



గువాహటిలో శ్రీలంకతో జరుగుతున్న తొలి వన్డేలో టీమిండియా భారీ (373) స్కోర్ చేసింది. స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లి శతకంతో చెలరేగాడు. తొలి బంతి నుంచి టాప్‌గేర్‌లో ఆడిన విరాట్ లంక బౌలర్లపై విరుచుకుపడ్డాడు. 80 బంతుల్లోనే 11 ఫోర్లు 1 సిక్సర్‌తో సెంచరీకి చేరువయ్యాడు. వన్డేల్లో విరాట్‌కి ఇది 45వ శతకం. అంతర్జాతీయ క్రికెట్‌లో 73వ సెంచరీ. శ్రేయాస్ అయ్యర్, రాహుల్‌తో కలిసి అతను స్కోర్ బోర్డును 300 దాటించాడు. విరాట్ , రాహుల్ జోరు చూస్తే టీమిండియా 400 స్కోర్ చేసేలా కనిపించింది. అయితే.. రజిత బౌలింగ్‌లో రాహుల్ బౌల్డ్ అయ్యాడు. హార్దిక్ పాండ్యా 14, అక్షర్ పటేల్ 9 రన్స్ చేసి అవుట్ అయ్యారు. చివర్లో దూకుడుగా ఆడే క్రమంలో విరాట్ (113) ఏడో వికెట్‌గా వెనుదిరిగాడు. రజిత బౌలింగ్‌లో కీపర్ మెండిస్ క్యాచ్ అదుకోవడంతో అతని ఇన్నింగ్స్‌కు తెరపడింది. అంతకుముందు ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ హాఫ్ సెంచరీలు సాధించారు. దాంతో టీమిండియా నిర్ణీత ఓవర్లలో 373 పరుగులు చేసింది. టాస్ ఓడిపోయి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఓపెనర్లు రోహిత్ (83), శుభ్‌మన్ గిల్ (70) శుభారంభం ఇచ్చారు. వీళ్లిద్దరూ తొలి వికెట్‌కు 143 పరుగులు జోడించారు. దసున్ షనక బౌలింగ్‌లో గిల్ ఎల్బీగా అవుట్ అయ్యాడు. కొంచెం సేపటికే హిట్‌మ్యాన్ మధుషనక బౌలింగ్‌లో బౌల్డ్ కావడంతో రెండో వికెట్ కోల్పోయింది. 28 రన్స్ చేసిన అయ్యర్ మూడో వికెట్‌గా వెనుదిరిగాడు. ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్నకేఎల్ రాహుల్ (39) టచ్‌లో ఉన్నట్టే కనిపించాడు. కానీ, రజిత బంతిని సరిగా అంచనా వేయలేక వికెట్ సమర్పించుకున్నాడు. లంక బౌలర్లలో కసున్ రజిత మూడు వికెట్లు తీశాడు. మధుషనక, ధనుంజయ, షనక, కరుణరత్నే తలా ఒక వికెట్ పడగొట్టారు.

చైతన్యరథం

రాష్ట్రంలో రాజకీయమంతా చంద్రబాబు, పవన్ చుట్టూనే తిరుగుతోంది. వారిరువురిని తిట్టటమే మంత్రులు పనిగా పెట్టుకున్నారు. కులాల మధ్య చిచ్చు, ప్రాంతాల మధ్య వైషమ్యాలు సృష్టిస్తున్నారు.

- మండలి బుద్ధప్రసాద్, మాజీ డిప్యూటీ స్పీకర్



వసంతాల తెలుగుదేశం

# టెక్నాలజీకి టిడిపి పెట్టింది పేరు : ఆదిరెడ్డి శ్రీనివాస్

తెలుగుదేశం పార్టీ టెక్నాలజీకి పెట్టింది పేరని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టి ఆర్ ఎస్ శిక్షణా కార్యక్రమంలో టిడిపి కాకినాడ రూరల్ పరిశీలకులు ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. వైసిపి అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను సోషల్ మీడియా, వివిధ రకాల టెక్నాలజీల ద్వారా ప్రజల్లోకి ఎలా చేరవేయాలో అనే విధానాలపై అవగాహన కల్పిస్తున్నారు. తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు, మిగిలిన మిత్రపక్షాల నాయకులను ప్రజల్లోకి వెళ్లకుండా ఏ విధంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారో కూడా ప్రజలకు వివరించాలని సూచించారు. వైసీపీ నాయకుల నిర్బంధ పాలన గురించి, ప్రజలకు వివరించి చైతన్య వంతులను చేయాలని కోరారు. టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజా సూరిబాబు రాజు, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు యనమల సూచనలు సలహాలు ఇచ్చారు.





## తన సొంత వారికి దోచిపెట్టేందుకే జగన్: సోమిరెడ్డి

ప్రజా సమస్యలను గాలికొదిలేసి తన సొంత మనుషులకు వేల కోట్ల కాంట్రాక్టులు, వారి సంస్థలకు వేల ఎకరాల స్థలాలు ఇవ్వడంలో ముఖ్యమంత్రి జగన్ నిమగ్నమైనట్లు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. నెల్లూరు నుంచి జూమ్‌లో విలేకరులతో మాట్లాతూ షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ అనుబంధ సంస్థ అయిన ఇండోసోలార్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి, నెల్లూరుజిల్లా గుడ్లూరు మండలంలో వేల ఎకరాలు దోచిపెట్టడానికి రంగం సిద్ధం చేశారని, చేవూరు, రావూరు, ఏలూరుపాడు, సాలిపేట గ్రామాలపరిధిలోని ఇళ్లవద్ద బయట అంగుళం స్థలం కూడా లేకుండా ఆక్రమించాలని చూస్తున్నారని, చివరికి స్మశానాలను కూడా వదలడం లేదని కలెక్టర్‌కు అర్జీలు దాఖలు చేశారన్నారు. హైకోర్టుకు వెళితే ఫిబ్రవరి 6కి వాయిదా వేసిందని, రైతుల అభ్యంతరాలను లెక్కచేయకుండా విశ్వేశ్వరరెడ్డి కంపెనీకి వేల ఎకరాలు కట్టబెట్టాలని తెగ తొందరపడుతుందన్నారు. భూముల కేటాయింపు కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని, భూసేకరణ పేరుతో ప్రభుత్వం గ్రామసభలు లేదా ప్రజాభిప్రాయ సేకరణ జరగలేదని ఆయన పేర్కొన్నారు. ఇవేవీ లేకుండా భూములు సేకరించడం అన్యాయం కాదా అని ఆయన ప్రశ్నించారు. రాత్రి రాత్రే చీకటి జీవో నెం 1 విడుదల చేయడం ఎంత వరకు న్యాయమో జగన్ చెప్పాలని ఆయన కోరారు.

## సంక్షిప్తం

### తీవ్రం

స్వప్రయోజనాల కోసం, కులాల మధ్య చిచ్చుపెడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రవినాయుడు ఆర్జీవిని హెచ్చరించారు.

### నియామకం

టిడిపి సోషల్ మీడియా విభాగం సలహాదారుడిగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి జీవిరెడ్డిలు నియమితులైనట్టు రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తెలిపారు

### మహోత్సవం

హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో మంగళవారం ప్రారంభమైన దశ మహా విద్యాపూర్వక నవ చండీయాగ మహోత్సవంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.

## చురుగ్గా

విశాఖ నార్త్ ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్‌రావు మళ్లీ పార్టీలో క్రియాశీలం కానున్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో మంగళవారం గంటా భేటీ అయ్యారు. కరోనా, ఇతర వ్యక్తిగత వ్యవహారాల కారణంగా కొంతకాలం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనలేక పోయినట్లు గంటా, లోకేష్‌తో చెప్పారు. సంక్రాంతి అనంతరం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటానని చెప్పారు.



LISTEN

అనపర్తి బొక్కవోలు మండలంలో అసంపూర్తిగా నిలిచిపోయిన కళ్యాణమండం వద్ద 'ఇదేం కర్మ మన కాపులకు' అంటూ భైఠాయించిన నియోజకవర్గ టిడిపి నేతలు

హెచ్చరిక

## ఆర్జీవీ మొరగడం మానుకో : శ్రీరామ్ చినబాబు



ఆర్జీవీ, ఒక మానసిక రోగి అని ఫిలిం ఇండస్ట్రీనే వెలివేసిందని, అటువంటి వ్యక్తి చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడే అర్హత లేదని తెలుగుయువ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు వ్యాఖ్యానించారు. ప్రజల కోరిక మేరకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిస్తే తప్పేంటి? జగన్ వేసే కుక్క బిస్కెట్లు తిని మొరగడం ఇకనైనా మాను కోవాలని, లేదంటే ప్రజలే బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు.

వినతిపత్రం

## మహిళా కమీషన్ స్పందించదా? అనిత

మహిళలపై దాడులు జరుగుతున్నా మహిళా కమిషన్ స్పందించదా? బాధితులను హోంమంత్రి ఎందుకు పరామర్శించరు? అని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత ప్రశ్నించారు. విజయవాడ తారకరామనగర్‌లో తెలుగు మహిళ ఇంటిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డిసిపికి మంగళవారం ఆమె వినతిపత్రం అందజేశారు.